


రాష్ట్ర ప్లీనం



గుంటూరు జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన సిపిఎం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో తిరుపతి జిల్లా సమీక్ష సారాంశాన్ని వివరిస్తున్న జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య

'జనసేన'లో లుకలుకలు

- తొలినుంచి రెబల్‌గానే కిరణ్‌రాయల్
- ఆరణిపై సభావేదికపైనే విమర్శలు
- మళ్లీ అధిష్టానం వద్దకు మద్దిస్తం



ఒకే వేదికపై ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు, జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జనసేనలో విభేదాలు భగ్గుమన్నాయి. ఇందుకు జనసేన వార్డు మీటింగ్ వేదికయ్యింది. ఎన్నికలకు ముందు నుంచే తిరుపతి జనసేన ఇంఛార్జి కిరణ్ రాయల్, అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మధ్య బేధాభిప్రాయాలు ఉన్నాయి. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జోక్యంతో అప్పట్లో పరిస్థితులు సద్దుమణిగాయి. ఇక ఎన్నికల్లో తిరుపతి నుంచి ఆరణి శ్రీనివాసులు విజయం సాధించారు. అయితే గెలిచిన తర్వాత ఆరణి శ్రీనివాసులు తన వెంట వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చిన నేతలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కిరణ్ రాయల్ ఆరోపిస్తున్నారు. దీనిపై ఇద్దరు నేతలు సభ వేదికగానే బహిరంగ విమర్శలకు దిగడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తిరుపతి రుయా ఆసుపత్రి బోర్డు సభ్యుని పదవికి వైసీపీ నుంచి వచ్చిన బండ్ల లక్ష్మీపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు లేఖ ఇవ్వడం పట్ల జనసేన నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ వైసీపీ కార్పొరేటర్‌లను జనసేన, టిడిపిలో పార్టీలో తీసుకోవద్దని కొంతమంది టిడిపి, జనసేన కార్యకర్తలు అంటుంటే ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీ అభివద్ధి కోసం వైసిపి కార్పొరేటర్‌లను తమ పార్టీలో తీసుకోవడానికి సుముఖత వ్యక్తం చేయడంతో జనసేనలో ఉన్న పలువురు నేతలు అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి జనసేనలో కోల్డ్ వార్ కొనసాగుతోంది. జనసేనలోకి వచ్చిన కొత్త కాపులకు, పాత కాపులకు మధ్య విభేదాలు మరోసారి పొడచూపాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుంచి జనసేనలోకి వచ్చి.. తిరుపతి ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణి శ్రీనివాసులకు, జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ మధ్య ఎన్నికల ముందు నుంచే కోల్డ్ వార్ జరుగుతోంది.

గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి చిత్తూరు ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణి శ్రీనివాసులు.. ఈ ఎన్నికల ముందు జనసేనలో చేరారు. ఆయనకి తిరుపతి సీటు కేటాయించడంతో స్థానికుడు కాదని కిరణ్ రాయల్ వ్యతిరేకించారు. దీంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా రంగంలోకి దిగి కిరణ్ రాయల్‌ను బుజ్జగించారు. అధ్యక్షుడి ఆదేశంతో కిరణ్ రాయల్ ఒక మెట్టు దిగి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం కష్టపడ్డారు. అయితే తిరుపతిలో శ్రీనివాసులు గెలిచిన తర్వాత కూడా మళ్లీ జనసేనలో ముసలం మొదలైందని గుస గుసలు వినిపిస్తున్నాయి. వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చిన ఆరణి శ్రీనివాసులు.. తనతో పాటు వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చిన వారి కోసమే పనిచేస్తున్నారని కిరణ్ రాయల్ ఆరోపిస్తున్నారు. వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చిన కొందరికి పదవులు కట్టబెడుతున్నారని.. గడిచిన వైసీపీ పాలనలో పార్టీ కోసం పనిచేసిన జనసైనికులను ఇప్పుడు పట్టించుకోవడం లేదని కిరణ్ రాయల్ తీవ్ర అసంతప్తితో ఉన్నారు. తాజాగా తిరుపతిలో కూటమి నాయకులు నిర్వహించిన వార్డు మీటింగుల్లో కిరణ్ రాయల్ తన అసంతప్తిని బయటపెట్టారు. బైరాగి పట్టెడలో జరిగిన కూటమి నేతల సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కిరణ్ రాయల్తో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ రాయల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో చాలా మంది జనసైనికులపై కేసులు పెట్టారని.. అయినప్పటికీ ఎక్కడా బెదరకుండా పార్టీ కోసం పనిచేశారని.. అలాంటి వారిని ఎమ్మెల్యే గుర్తించాలని ఆరణి శ్రీనివాసులు ఎదురుగానే కామెంట్లు చేశారు. పదవులను వైసీపీ నుంచి వచ్చిన బంధువులకు కట్టబెట్టడం సరికాదని విమర్శించారు. దీన్ని అధినేత పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకెళ్తామని అన్నారు. మరోవైపు ఆరణి శ్రీనివాసులు కూడా ఎక్కడా తగ్గలేదు. పార్టీ కోసం పనిచేసిన ఎవ్వరినీ వదులుకోమని.. అందరికీ న్యాయం చేస్తామని కిరణ్ రాయలుకు కౌంటర్ ఇచ్చారు. కేసులు ఎందుకు పెట్టారో.. జైలుకి ఎందుకెళ్లారో తెలుసని డైరెక్ట్ ఎటాక్ చేశారు. పార్టీలో కష్టపడిన వారు ఎవరో తనకు తెలుసని ఆయన అన్నారు. ఎమ్మెల్యే.. కిరణ్ రాయల్ మధ్య జరిగిన ఈ మాటల యుద్ధంతో మళ్లీ తిరుపతి జనసేన పార్టీ గ్రూపులుగా విడిపోయినట్టు కనిపిస్తోంది. అధినేత పవన్ కళ్యాణ్ ఎలా సరిదిద్దుతారో వేచి చూడాల్సిందే. ఏదిఏమైనా పేరుకే కూటమి అయినా, టిడిపిలోనూ, జనసేనలోనూ, బిజెపిలోనూ గ్రూపులు గ్రూపులుగా చీలిపోయి ఉన్నారన్నది మాత్రం స్పష్టం.

'అతిసార' కలకలం

ఇప్పటికే ముగ్గురు మృతి


మరో ఇద్దరి పరిస్థితి విషమం

తూర్పున 200పైనే కేసులు

పిచ్చాటూరులో ఈరోజే 35మందికి..

ప్రజాశక్తి - తిరుపతి, పిచ్చాటూరు

'జ్వరంతోనూ, వాంతులు, విరేచనాలతో చనిపోతున్నారు' అంటే నవ్విపోదురుగాక నాకేంటి అన్న రీతిన డిఎంహెచ్‌ఒ అధికారులు ఉన్నారు. కేవలం నీటి కాలుష్యం వల్ల అతిసార ప్రబలడం కలకలం రేపుతోంది. తిరుపతి జిల్లాలో అతిసార వ్యాధి రోజురోజుకీ ప్రబలుతోంది. పది రోజుల కాలంలోనే ముగ్గురు మతి చెందారు. జిల్లాలో 200 కు పైగా కేసులు నమోదవడం కలకలం రేపుతోంది. ప్రస్తుతం మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో పాటు శ్రీకాళహస్తి, పిచ్చాటూరు, గూడూరు, తిరుపతి, చంద్రగిరి పరిసర గ్రామాల్లో విస్తతంగా ప్రబలుతోంది. తిరుపతి రుయాతో పాటు ప్రైవేట్ ఆస్పత్రులలో రోగుల తాకిడి పెరుగుతోంది. నాలుగు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని లు మంగళంలో డయేరియా పై అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన చేపట్టాలని పిలుపునిచ్చారు. అయితే మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు మరింత చొరవ తీసుకుని పారిశుధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టకపోవడంతో అతి సార రోజురోజుకూ పెరుగుతోంది. పిచ్చాటూరు మండలం నీరువాయి హరిజనవాడలో దాదాపు 35 కేసులకుపైనే నమోదవడం గమనార్హం. ఈ నేపథ్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి శుక్రవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. రోగులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. అయితే ఆ ప్రాంతంలో తాగునీరు కలుషిత మవడం, పరిసరాలంతా అపరశుభ్రత నెలకొనడం తోనే అతిసార వ్యాపిస్తున్నట్లు అధికారులు గుర్తించడం గమనార్హం. పంచాయతీల్లో నిధుల లేమి వల్లనే తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందన్న విమర్శలు లేకపోలేదు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతిసార బాధితురాలిని పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ కోనేటి ఆదిమూలం, డిఎంహెచ్‌ఒ

నీరువాయిలో 35 మందికి...

పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి చెందిన 35 మందికి డయేరియా సోకింది. వీరంతా నగరి ఏరియా ఆస్పత్రిలోనూ, తిరుపతి రుయాలోనూ చికిత్స పొందుతున్నారు. 35 మందిలో 23 మంది రికవరీ అయ్యి ఇంటికి చేరుకున్నారు. 12 మంది నగరిలోనూ, 9 మంది తిరుపతి రుయాలోనూ చికిత్స పొందుతున్నారు. నీరు, ఆహారం కలుషితం వల్లనే వీరు అనారోగ్యం పాలైనట్లు వైద్య అధికారి అహ్మద్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రాధారాణిలు డిఎంహెచ్‌ఒ శ్రీహరికి తెలియజేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంఎల్‌ఎ కోనేటి ఆదిమూలం వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఎంహెచ్‌ఒతో కలిసి కోనేటి ఆదిమూలం బాధితులను పరామర్శించారు. అతిసార ప్రబలడానికి కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, 108 అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

కలెక్టర్ దృష్టికి ఎకో సెన్సిటివ్ జోన్ సమస్యలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఎంపి మద్దిల గురుమూర్తి కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో ఉన్న ప్రజల జీవన విధానం దుర్భరంగా మారిందని, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాలకు సంబంధించిన వాకాడు, చిట్టమూరు, తడ మండలాలు ఈ జోన్ పరిధిలో ఉన్నాయని, గత మూడు సంవత్సరాలుగా వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నామని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో శాశ్వత రహదారులు నిర్మించలేనందున వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా పాడైపోయి ప్రయాణం సాగించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అత్యవసర సమయాలలో కనీసం అంబులెన్సు ప్రయాణం సాగించలేని పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఒక కమిటీ నియమింపబడిందని, మునుపటి కలెక్టర్ లక్ష్మి షా ఎకో సెన్సిటివ్ జోన్ ప్రాంతంలో పర్యటించి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ తదుపరి ఏర్పడిన పరిస్థితులలో ఆయన మారిపోవడంతో సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వీలైనంత త్వరగా కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. త్వరలోనే కమిటీ మీటింగ్ వేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

18 నుండి ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఈనెల 18వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, జిల్లా కుష్టు ఎయిడ్స్ టీబీ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లాలోని వైద్యాధికారులందరికీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆశ, మగ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి, వారి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి, వాటికి సంబంధించిన చికిత్సను అందించాలన్నారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మచ్చలను అశ్రద్ధ చేయకుండా శరీరంలో పూర్తిగా పరీక్ష చేయాలన్నారు. ఇందుకోసమే ఆడవాళ్లను ఆశ వర్కర్లు, మగవాళ్ళను మేల్ వాలంటీర్లు పరీక్ష చేస్తారన్నారు. అనంతరం డామియ ఎన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ కార్యదర్శి శివ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కుష్టు వ్యాధి గురించి వైద్యాధికారులకు వివరించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ మదుల వాణి, డాక్టర్ హరిత, లెప్రసీ వార్డు వైద్యాధికారి డాక్టర్ మధుబాబు పాల్గొన్నారు.

లెజెండరీ అవార్డ్సుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్



2024 సంవత్సరానికి వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులను గుర్తించి వారికి ఈ నెల 28న లెజెండరీ అవార్డ్స్ ప్రదానం చేయనున్నట్లు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి, ప్రముఖ స్వాతంత్రసమరయోధులు అల్లూరి సీతారామరాజు స్మారక దీనాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈ నెల 28న ఆదివారం ఉదయం 9 గంటలకు పురస్కారాల ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలతో ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తులను 6302908528, 9705313061 మొబైల్ నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపాలని అన్నారు. అవార్డు గ్రహీతల ఎంపికలో షరతులు వర్తిస్తాయని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

షార్ జంక్షన్‌లో ఆటోస్టాండ్ ఏర్పాటు

ప్రజాశక్తి - సూళ్లూరుపేట



పుర ప్రజల సౌకర్యార్థం హోలి క్రాస్ (షార్ జంక్షన్) లో ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేశారు.

శుక్రవారం హోలీ క్రాస్ షార్ జంక్షన్‌లో బయట ప్రదేశాలనుంచి వచ్చి షార్ జంక్షన్‌లో దిగేటటువంటి సూళ్లూరుపేట మున్సిపాలిటీ తూర్పు భాగాన, అలాగే తూర్పు పల్లెలు, శ్రీహరికోట వాసులకు ఉపయోగపడేటట్లుగా సిఐటియు అనుబంధంగా ఈ ఆటో స్టాండ్ ఏర్పాటు చేశారు. ఈ స్టాండ్‌ను భవన నిర్మాణ కార్మిక సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు అల్లెయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు/ సిపిఎం మండలం నాయకులు సాంబశివయ్య, చంద్రశేఖర్, పద్మనాభయ్య, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, లక్ష్మయ్య, సుబ్బారావు, మండల ఆటోరిక్షా కార్మిక అధ్యక్షులు కరీమ్, హోలీ క్రాస్ స్టాండ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఈ.వెంకటేశ్వర్లు, మురళి పాల్గొన్నారు.

రేపు యుపిఎస్‌సి పరీక్ష

హాజరుకానున్న 1199మంది అభ్యర్థులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈనెల 14న జిల్లాలో జరగనున్న యూపీఎస్సీ కంబైన్డ్ మెడికల్ సర్వీస్-2024 పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తయ్యాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.యస్ మురళి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సంబంధిత అధికారులతో ఈ నెల 14 న జరగనున్న యుపిఎస్సి పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఆదివారం ఉదయం 9.30 నుండి ఉదయం 11.30 వరకు మూడు సెంటర్లలో, మధ్యాహ్నం 2.00 నుండి మ.4.00 వరకు 3 సెంటర్లలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 3 సెంటర్లు ఉన్నాయని, 1199 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్దకు ఆర్టీసీ వారు సకాలంలో బస్సులు నడపాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ తిరుపతి నిషాంత్ రెడ్డి పాల్గొన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో

1.80లక్షల జరిమానా

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 18 మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున లక్ష 80వేల రూపాయలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పునిచ్చారు. ముగ్గురికి రెండు రోజులు చొప్పున జైలు శిక్ష విధించారు. వీరితోపాటు రోడ్డుపైన వాహనదారులకు, పాదచారులకు, ఇబ్బంది కలుగజేసే రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు చేస్తూ ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న 62 మందిని కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున మొత్తము రూ. 31వేల జరిమానా విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని పోలీసులకు సూచించారు.

రైతు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి - గూడూరు టౌన్

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో మండల రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని గూడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.గోపినాయక్, మండల వ్యవసాయ అధికారి వి.రమేష్ తెలిపారు. గోపినాయక్ మాట్లాడుతూ ఈ పథకంలో 129 మంది రైతులను అర్హులుగా గుర్తించి నమోదు చేశామన్నారు. ముఖ్యంగా ల్యాండ్ లింకేజి, ఈకెవైసి అందుబాటులో లేకపోవడం వల్ల పథకం అందడం లేదన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి లబ్ధి చేకూరేలా చూస్తామని తెలిపారు.





ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దండి : బొజ్జల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'పల్లెలు బాగుంటే పట్టణాలు బాగుంటాయి.. పట్టణాలు బాగుంటే రాష్ట్రాలు బాగుంటాయి.. రాష్ట్రాలు బాగుంటే దేశం బాగుంటుంది' అన్న గాంధీజీ నినాదంతో గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ నియంత పోకడలకు స్వస్తి పలికి గ్రామ స్వరాజ్యం వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోందనీ, లక్ష్యం నెరవేరేలా పంచాయతీల కార్యదర్శులు శ్రమించాలని కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం ఎమ్మెల్యే భేటీ అయ్యారు. పంచాయతీల పాలనపై సమీక్ష చేశారు. ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికను వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం దెబ్బతినకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామానికి విధిగా వెళ్లి అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకోవాలనీ, 48 గంటల్లోగా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని ఆదేశించారు. తిరుపతిజిల్లా గ్రామీణ పంచాయతీ అధికారి సుశీల దేవి, జిల్లా డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఆదిశేషాద్రి పాల్గొన్నారు.

ఏపీఆర్‌సెట్ ఇంటర్వ్యూకు 3,476మంది హాజరు

ప్రజాశక్తి - క్యాంపస్

రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటీల్లో పీహెచ్‌డీ కోర్సులో ప్రవేశానికి చేపట్టిన ఏపిఆర్‌సెట్ 2023-24 ఫలితాలు విడుదలయ్యాయి. ఇందుకు సంబంధించిన ఫలితాలను కన్వీనర్ ఆచార్య బి. దేవప్రసాదరాజు తిరుపతిలో శుక్రవారం విడుదల చేశారు. మే నెలలో నిర్వహించిన ఏపిఆర్‌సెట్ 2023-24 పీహెచ్.డీ ప్రవేశ పరీక్షకు 10,050 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 8,651 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 4,352 మంది ఇంటర్వ్యూలకు అర్హత పొందారు. 3,476 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరికి ర్యాంకులను కన్వీనర్ ఆచార్య బి. దేవప్రసాద్‌రాజు ప్రకటించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు కౌన్స్ లింగ్ తేదీలను తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను చూడవచ్చని తెలిపారు.



అనధికార హాకర్లను తొలగించండి : ఈవో

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలోని వరాహస్వామి విశ్రాంతి భవనం, ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని దుకాణాలను శుక్రవారం అధికారులతో కలిసి ఈవో జె.శ్యామలరావు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా షాపుల లైసెన్స్‌లు, సంబంధిత ధవీకరణ పత్రాలను పరిశీలించారు. షాపింగ్ కాంప్లెక్స్ వరండాలో సరకులను నిల్వ ఉంచి, భక్తుల రాక పోకలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న దుకాణదారులను, షాపింగ్ కాంప్లెక్స్ చుట్టుపక్కల అనధికారిక తట్టలు, హాకర్లను హెచ్చరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో అనధికారిక తట్టలు, హాకర్ల లైసెన్సులను తనిఖీ చేసి ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు గోకులంలోని సమావేశ మందిరంలో జేఈవో వీరబ్రహ్మంతో కలిసి టీటీడీ రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలపై ఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఎస్టేట్స్ అధికారి విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి మల్లిఖార్జున, ఏఈవో చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ప్రాంతాల్లో ఇసుక కొరతను తీర్చాలి

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

తిరుపతి జిల్లా పరిధి లోని అర్బన్ ప్రాంతాల్లో ఇసుక కొరతతో గృహ నిర్మాణ దారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి పి. చిన్నా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 8 నుండి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత ఇసుక పథకం అమలు లోకి వచ్చిందని, అయితే అర్బన్ ప్రాంతాల్లో ఇసుక కొరకు నాగలాపురం మండల పరిసర ప్రాంతాలు, వెంకటగిరి పరిసర ప్రాంతాలు పై ఆధారపడటం వలన వినియోగ దారులకు తలకు మించిన భారంగా మారిందని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాలలోని తనపల్లి, గొల్లపల్లి, చిగురువాడ, ముళ్లపూడి, కుంట్రపాకం గ్రామాలలో అందుబాటులో ఉన్న ఇసుక మాత్రం అనధికారికంగా రాత్రి వేళల్లో ఒక ట్రాక్టర్ 4 నుండి 5 వేల రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. వినియోగ దారులపై భారాలను దష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే తిరుపతి పరిసర ప్రాంతాల్లోని ఇసుకను ప్రభుత్వమే వినియోగ దారులకు అందుబాటులో తీసుకురావాలని కోరారు.

యువతకు స్ఫూర్తి మలాలా?

ప్రజాశక్తి - తిరుపతి సిటి

యువతకు స్ఫూర్తి మలాలా అని వక్తలు ఉద్ఘాటించారు. వేమనవిజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సావిత్రిబాయిపూలే ట్యూషన్ సెంటర్లో మలాలా జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిరుపతి బాలోత్సవం అధ్యక్షులు నడ్డినారాయణ, గురునాథం, మల్లారపు నాగార్జున ట్యూషన్ సెంటర్ టీచర్లు చంద్రశేఖర్, రవి పాల్గొన్నారు. విద్యే సర్వస్వం అనుకున్న 11 ఏళ్ల మలాలాపై అతి క్రూరంగా తాలిబన్ల తూటాలకు ఎదురొడ్డి మృత్యుంజయురాలై ఐక్యరాజ్యసమితి ఆహ్వానం మేరకు ప్రపంచాన్ని అబ్బురపరిచేలా ఉపన్యసించారని గుర్తు చేశారు. 17 ఏళ్లకే నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారని తెలిపారు. ఆడపిల్లల విద్య కోసం అలుపెరుగని పోరాటం చేసిన సాహసబాలిక మలాలా అని అన్నారు.

శ్రీసిటీ టాటా స్మార్ట్‌ఫుడ్స్ పరిశ్రమకు 'లీడ్ ప్లాటినం సర్టిఫికేషన్'

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

శ్రీసిటీలోని ప్రముఖ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ టాటా స్మార్ట్‌ఫుడ్స్ లిమిటెడ్ (టిఎస్‌ఎఫ్‌ఎల్) ప్రతిష్టాత్మక యుఎస్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వారి లీడ్ ప్లాటినం సర్టిఫికేషన్ అందుకుంది. సంస్థ యొక్క స్థిరమైన, పర్యావరణ హిత కార్యకలాపాలకు గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. ఈ విజయం పట్ల టిఎస్‌ఎఫ్‌ఎల్ అసోసియేట్ డైరెక్టర్, ఫ్యాక్టరీ హెడ్‌ఎస్‌సి పురుషోత్తమన్ సంతోషం వ్యక్తం చేశారు. టిఎస్‌ఎఫ్‌ఎల్ బందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందనలు తెలిపారు.

తిరుపతిలో గ్రోసరీ డెలివరీ బిగ్‌బాస్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

టాటావారి బిగ్ బాస్కెట్ తమ పది నిమిషాల డెలివరీని ఇపుడు తిరుపతిలోనూ ప్రారంభించిందని బిజినెస్ హెడ్ విజయ్ చెప్పారు. రోజువారీ నిత్యావసర వస్తువులను మెరుపు వేగంతో కేవలం పది నిమిషాల్లో డెలివరీ చేయడం వినియోగదారులకు కొత్త అనుభూతిని అందిస్తోంది. తాజా గృహ, ఆహార పదార్థాలు పదివేలకు పైగా ఉత్పత్తులను నగరవాసులు ఎంచుకోవచ్చు. కేవలం పది నిమిషాల్లో డెలివరీ అవుతాయి. డెలివరీ ఉచితం. వినియోగదారులు ప్లేస్టోర్, యాప్ స్టోర్, బిగ్ బాస్కెట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సేవలను పొందవచ్చు.

ట్రిపుల్ ఐటీకి ముగ్గురి ఎంపిక



దయానా ధనుష్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బిఎన్ జెడ్‌పీ హైస్కూలు విద్యార్థులు ఇడుపుల పాయం ట్రిపుల్ ఐటికి ఎంపిక య్యారు. బిఎన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించిన వెస్ట్ వరుత్తూరు పంచాయతీ కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన సిరివి ఆదెయ్య కుమార్తె సి దయానా, కుంభాకం గ్రామానికి చెందిన కారని చెంగయ్య కుమారుడు కారని ధనుష్ 2024 -25 విద్యా సంవత్సరం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యులు రమణయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఇద్దరు విద్యార్థులు పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సంపాదించి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా వుందని ప్రధానోపాధ్యాయులు రమణయ్య తెలిపారు. ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం తమ పాఠశాలకే కాకుండా ఈ మండలానికి గర్వ కారణంగా వుందని విద్యార్థులను కొని యాడారు. విద్యాశాఖాధికారులు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు అభి నందించారు.



చారుమతి

తిరుపతి డెస్క్: కెవిబిపురం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూలులో చదువు తున్న కెచారుమతి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కె చారుమతి ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో 590 మార్కులతో మండల ఫస్ట్ ర్యాంక్ సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం తమ పాఠశాలకు, ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారమని ప్రతి విద్యార్థి చారుమతిని స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధి సాధిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్: వెంకటగిరి మండలం పెరియవరం కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు జీవన ఎరువులు, జీవ నియంత్రణ కారకాలు ప్రాముఖ్యత, వినియోగంపై శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త గోవిందరాజులు, వ్యవసాయ శాఖ అధికారి నాగార్జునసాగర్ పాల్గొన్నారు.

బాలరాజు కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాల్టీ జెండామాను వీధికి చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంతి ఉద్యోగి కటికం బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జీవరత్నంనాయుడు, డిజి ధనపాల్, ఎన్ఎస్ ధనపాల్, నాయుడు, కటికం నాగార్జున పాల్గొన్నారు

నేడు మహతిలో 'తిరుపడి సిరి సంత' ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు వెన్నుదన్నుగా కనెక్ట్ 2 ఫార్మర్ సంస్థ ప్రతి మాసం నిర్వహించే 'తిరుపడి సిరి సంత' ఆర్గానిక్ మేళాను శనివారం, ఆదివారం మహతి కళాక్షేత్రంలో నిర్వహిస్తామని నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో దేశీ విత్తనాలు, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, పంచగవ్య ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, చేతి వృత్తులు ఇతరత్రా ఆరోగ్యకర ఉపయుక్త వస్తువులు విక్రయిస్తామన్నారు. యువ రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచడానికి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కనెక్ట్ 2 ఫార్మర్ సంస్థ నిర్వాహకులు శిల్ప పేర్కొన్నారు.

రెడ్డప్పకు ఘన సన్మానం



కలకత్తా రెడ్డెప్పను సన్మానిస్తున్న సుమన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి జానపద కళాకా రుడు కలకత్తా రెడ్డెప్పకు ప్రముఖ సినీ హీరో సుమన్ ఘనంగా సన్మానించారు. మనం ఫౌండేషన్ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవ సభను ఇటీవల తెలంగాణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఈ సన్మానం నిర్వహించారు.

సాయికి శ్రేష్ట ఆల్ ఇండియా ర్యాంకు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్ : ఏర్పేడు మండలంలోని మర్రిమంద దళితవాడకు చెందిన కల్లూరు రంగయ్య కుమారుడు కల్లూరు ద్రోణ సాయి 1 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు శ్రీ సాయి బ్రిలియంట్ స్కూల్ పాపానాయుడుపేటలో చదివాడు. 8 నుంచి 10 వ తరగతి వరకు మార్గ చిన్మయ విద్యాలయలో 10వ తరగతిని పూర్తి చేసుకుని శ్రేష్ట ఆల్ ఇండియా ప్రతిభావంతులైన పరీక్షను రాసి ఆలిండియా 136 ర్యాంక్ సాధించాడు. ఇతని శ్రమకు ఫలితంగా ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయలో ఇంటర్మీడియట్ సీట్ సంపాదించాడు. అతని పట్టుదలకు తల్లిదండ్రులు ఆనందిం చారు. స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: స్థానిక పురపాలక సంఘం గేట్ పుత్తూరు తాటితోపు వీధిలోని బాల వినాయక స్వామి దేవాలయంలో కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ను మేళ తాళాలతో ఘన స్వాగతం పలికి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్ ధనపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు కరుణాకరన్, బిసిఆర్ యుగంధర్, మాజీ వైస్ చైర్మన్ డిఎస్ గణేష్, డి ఏలుమలై అమ్ములు, బిసి నాయకులు షణ్ముగం రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కుక్కంబాకంలో 'నేను బడికి పోతా'

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కుక్కంబాకం పంచాయతీలోని ఎంపీపీ పాఠశాలలో విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న విద్యార్థులను తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి వారి పేర్లు నమోదు చేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా పలువురిని బిఎన్ కండ్రిగ ప్రభుత్వ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చేర్పించారు.

మంగళ్‌దీప్ క్యాంపెయిన్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐటిసి మంగళ్‌దీప్ తమ కొత్త, 'దిల్ సే కర్ బాత్, భగవాన్ సే సాథ్' కాంపైన్ ను ప్రారంభించినట్లు ఐటీసీ మ్యాచెస్ అండ్ అగరుబత్తి బిజినెస్ (ఎంఏబీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ క్యాంపెయిన్‌ను లక్ష్యభరితమైన ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వీ ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్‌ను ఐటిసి మంగళ్‌దీప్ విడుదల చేసిందన్నారు. మంగళ్ దీప్ ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి పాల్గొన్నారు.

చెట్టుకొమ్మ పడి భక్తురాలికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి -తిరుమల: చెట్టుకొమ్మ పడి ఓ భక్తురాలికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం తిరుమలలో చోటుచేసుకుంది. బెంగళూరుకు చెందిన ఉమారాణి తిరుమల కొండపై ఉన్న జాపాలి క్షేత్రంలో ఆంజనేయ స్వామి దర్శనం కోసం వెళుతుండగా తీవ్ర ప్రమాదానికి గురైంది. దర్శనం కోసం వెళ్తుండగా.. ఆలయ ముఖ ద్వారానికి సమీపానికి వచ్చాక హఠాత్తుగా ఓ పెద్ద చెట్టుకొమ్మ విరిగి ఆమె పై పడింది. ఆ కొమ్మ ఆమె తలపై పడడంతో ఆమె నేలకూలింది. పక్కనే ఉన్న వ్యక్తి అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదానికి గురికాలేదు. ఈ దెబ్బతో ఆ యువతికి తలకు, వెన్నెముకకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స అందిస్తున్నారు.

రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలం స్వాధీనం

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డు వద్ద ఎల్‌ఏ సాగరం గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 65-7 1 లో ఆక్రమణలో ఉన్న సుమారు 5 కోట్ల రూపాయల విలువ చేసే 8 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని నాయుడు పేట మండల విఆర్‌ఓలు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. అదే సర్వే నంబర్ లో పట్టా స్థలాన్ని కొనుగోలు చేసిన ఓ ప్రైవేట్ వ్యక్తి సుమారు కోట్ల రూపాయలు విలువ చేసే 8 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ గోడను నిర్మించారు. సూళ్లూరుపేట ఆర్డీవో, నాయుడుపేట తహశీల్దార్ లకు అందిన అనేక ఫిర్యాదుల మేరకు శుక్రవారం జెసిబి తో ప్రైవేటు వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన ప్రహరీ గోడను తొలగించారు. స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలంలో హద్దురాళ్ళు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.సూళ్లూరుపేట ఆర్డీవో, నాయుడు పేట తహశీల్దారు ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు తొలగించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు ఎల్ ఎ సాగరం విఆర్వో శ్రీనివాసులు తెలిపారు. కాగా నాయుడుపేట పట్టణంలో అనేక ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలు విలువగల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలో ఉన్నాయి. వందల కోట్ల రూపాయల విలువ గల ప్రభుత్వ స్థలాలను ఆక్రమణల చెర నుంచి స్వాధీనం చేసుకొని అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు మండల పరిధిలోని వేముల పాలెం వద్ద రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఆటోను రూరల్ పోలీస్‌లు శుక్రవారం పట్టుకున్నారు. రూరల్ ఎస్‌ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు.. గాంధీ నగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఈదల పల్లి గ్రామం నుండి గాంధీ నగర్ కు అటోలో 400 కేజీల రేషన్ బియ్యాన్ని తరలి స్తుండగా స్థానికుల సమాచారం మేరకు పట్టుకుని వాహనాన్ని సీజ్ చేశామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గడువులోపు స్మార్ట్‌సిటీ పనులు పూర్తవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:

తిరుపతి స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఆఫ్ ఛైర్మన్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాలులో తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూతిరుపతి స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన వివిధ రకాల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరా మైదానం లోని ఇండోర్ స్టేడియంకు సంబంధించిన పనులను ఆగస్టు 15 లోపు పూర్తి చేయాలని తెలిపారు. గొల్లవాని గుంటలోని క్రికెట్ స్టేడియం పనులను రెండు నెలల లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ఏజన్సీ తో మాట్లాడి వైజాగ్, కాకినాడ ప్రాజెక్టుల కన్నా ఎక్కువ సౌకర్యాలు ఉండేలాగా చూడాలని తెలిపారు. సోలార్ పవర్ ప్రాజెక్ట్ ప్రత్యేక నివేదిక ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ ఈ మోహన్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వి.ఆర్. చంద్ర మౌళి పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు: డిఎస్‌పి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. రైళ్లల్లో అనుమానాస్పదంగా ప్రయాణించే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాట్ ఫామ్‌పై ఉన్న ఆకతాయిలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైళ్లల్లో గంజాయి అక్రమ రవాణా కాకుండా తనిఖీలు నిర్వహించామని, రైల్వేస్టేషన్లో కొంత మంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వారిపై నిఘా పెడుతున్నామని తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిఐలు పాపారావు ,రవి కిరణ్ ,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.




రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- రామచంద్రాపురం (చంద్రగిరి): యూనియన్ బ్యాంకు గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే లైట్ మోటార్ వెహికల్ కారు డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలలోని గ్రామీణ ప్రాంతానికి చెంది 19 సంవత్సరాలు నిండి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగిన నిరుద్యోగ పురుషులు, మహిళలు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. పదవ తరగతి పాస్ అయిన వారు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ గ్రామీణ అభివృద్ధి సంస్థ 11-48, ద్వారకా నగర్ (రాయల్ వెక్టరీ స్కూల్ దగ్గర) కొత్తపేట చంద్రగిరిలో ఈ శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, రాను పోను ఒక్కసారి ఛార్జీలు ఇస్తారని, హాస్టల్ వసతి ఉంటుందన్నారు. శిక్షణానంతరం ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల పురుషులు, మహిళలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్ పోర్టు సైజు ఫొటోలతో సంస్థకు వచ్చి వారి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు తమ సంస్థ కార్యాలయంలో తెలుసుకోవచ్చన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించండి: రెడ్డిబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ప్రభుత్వ ఆదరణ కరువై బతుకుతున్నారని వారి సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి తోడ్పడాలని జౌళిశాఖ మంత్రి సవితమ్మకు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్నరెడ్డిబాబు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో నిర్వహించిన చేనేత ఆత్మీయ సదస్సుకు హాజరైన మంత్రి సవితకు ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రెడ్డి బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఉపకులాలన్నీ కలిపి చేనేత కులంగా జీవో ఇవ్వాలని, ఉచిత విద్యుత్తు, చేనేతకు బీమా, చేనేత భవన్ నిర్మాణానికి ఐదు సెంట్ల భూమి, చేనేత, మరమగ్గాల రుణాలను మాఫీ చేయాలని, చేనేతలకు ఉపయోగించే ముడి సరుకును క్రమబద్ధీకరించి 50 శాతం రాయితీతో అందించాలని, ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, నేత బజార్లు ఏర్పాటు చేయాలని, చేనేత ఉత్పత్తులపై జీరో శాతం జీఎస్టీతో అమ్మకాలు నిర్వహించు కునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బాల వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటేష్, రవీంద్ర పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న చేనేత ఐక్యవేదిక నాయకులు

సీఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: నీడిల్‌కి చెందిన సిఐ ఇన్‌స్టిట్యూట్ ఈనెల 11వ తేదీ విడుదల చేసిన సిఏ అండ్ సిఎంఎ పరీక్ష ఫలితాలలో ఎమరాల్డ్స్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేశారని ఆ సంస్థ డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. స్థానిక ఎల్‌బిసి రోడ్డులోని ఆ కళాశాల ప్రాంగణంలో వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వెంకటేష్ యాదవ్ 492, చరణ్ సాయి 377, దిలీప్ 365 మార్కులతో టాపర్లుగా నిలిచారని, మొత్తం 69. 76 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. కొలకత్తాకు చెందిన సిఎం ఇన్‌స్టిట్యూట్ ఫలితాలలో తమ విద్యార్థులు ఎం రాధిక 312, ప్రణవ్ 304, లిఖిత298, సుశీలేంద్ర 292 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని, ఇందులో 91.04 శాతం ఉత్తీర్ణత సాధించా రన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఎందుకు సహకరించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పెంచలయ్య

పశువైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచండి

విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వివిధ కళాశాలలో పశు వైద్య విద్యార్థులకు ఇస్తున్న ప్రతినెల స్టేట్ అండ్ 7వేల నుంచి రూ.15వేలకు పెంచాలని విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. పశు వైద్య విద్యార్థులకు ఇస్తున్న స్టైఫండ్‌ను 7వేల నుండి 15 వేల రూపాయల వరకు పెంచాలని శుక్రవారం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఆంధ్రప్రదేశ్ పశు వైద్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు ఎజ్రా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి తమ స్టైఫండ్ రూ.7వేలు మాత్రమే ఉందని, అది రోజు వారి అవసరాలకు సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్టైఫండ్ ను రూ.15వేలకు పెంచి, ప్రతి నెలా మొదటి తేదీనే విద్యార్థుల అకౌంట్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ పశు వైద్య విద్యార్థుల సంఘం అధ్యక్షులు జూనపూడి ఎజ్రా డిమాండ్ చేశారు. ధర్నాలో భాగంగా కాలేజ్ మెయిన్ బిల్డింగ్ నుండి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించి యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఆకాష్, వైస్ ప్రసిడెంట్ పవన్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నగరంలోని ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే ను పాటించడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. డ్రైడేలో భాగంగా శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంజినీరింగ్, హెల్త్ అధికారులు, సిబ్బందితో కలసి కమిషనర్ తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు కమిషనర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డిఈ లు మహేష్, శ్రావణి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -రామచంద్రపురం: చంద్రగిరి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేద్దామని అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని)అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందేటట్లు చూడాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాయలచెరువును ఏడాదిలోగా ప్రాజెక్టుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేసి, ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి శాఖ అధికారి నుండి అభివృద్ధి నివేదికలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. వాగు పోరంబోకు ప్రభుత్వ భూములు అనధికారికంగా కబ్జాలు చేసి గృహాలు నిర్మించుకుంటే ఏ విధంగా కరెంటు సర్వీసులు ఇచ్చారని రాయలచెరువు పేట ఏఈ రామ్మూర్తిని ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఎన్‌ఓసి ధ్రువ పత్రం మేరకు కరెంటు సర్వీసులు ఇచ్చామని ట్రాన్స్కో ఎమ్మెల్యేకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా వ్యవహరించి కబ్జా చేసిన భూములకు ఎన్‌ఓసీలు ఎలా ఇస్తారని సి రామాపురం, నెత్త కుప్పం, గ్రామపంచాయతీ కార్యదర్శులపై ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో బిల్లులు అందించాలని హౌసింగ్ ఏఈని ఆదేశించారు. రాయలచెరువు - అనుపల్లి రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చడానికి అంచనాలు తయారు చేయాలని రోడ్లు భవనాల శాఖ డిఈఈ సూర్యనారాయణ రెడ్డిని ఆదేశించారు. సి రామాపురం, రాయల చెరువు కట్ట ప్రాంతాలలో గంజాయి విక్రయాలు, వాడకం ఎక్కువగా సాగవుతోందని ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రత్యూష, తహసిల్దార్ ఉషారాణి, సిడిపిఓ జ్యోతి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి పాల్గొన్నారు.

ఐటీ హబ్‌కు కేరాఫ్ తిరుపతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ, రామచంద్రాపురం: ఐటీ హబ్ గా తిరుపతి నిలిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. బెంగళూరు, చెన్నై నగరాలకు మధ్యలో తిరుపతి ఉండటంతో ఐటీ రంగం అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అన్నారు. బీఆఫ్ ఆధ్వర్యంలో ఏపీ ఐటీ 3. టెక్ సమ్మిట్ శుక్రవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించారు. ఈ సమ్మిట్ లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. తిరుపతి విద్యాకేంద్రంగా ఉండటమే కాక త్రి, ఫైవ్ స్టార్ హోటల్స్ ఉండటంతో పాటు ఆధునిక వసతులతో ఇస్కాంటెక్ ఉన్నాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెబుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రేణిగుంట విమానాశ్రయం ఉండటంతో ఐటి పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని ఆయన చెప్పారు. ఐటి పరిశ్రమలకు వెంటనే అనుమతులు ఇప్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. తిరుపతిని ఐటీతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్ లు పట్టుదలతో ఉన్నట్లు ఆయన చెప్పారు. తిరుపతి ఐటి హబ్ గా మారితే స్థానిక యువతకు ఉద్యోగాలు లభించి బయటిప్రాంతాలకు వెళ్లే పరిస్థితి తప్పుతుందని

- ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు - ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని హెచ్చరిక



ఆయన తెలిపారు. బాబు వస్తే జాబు వస్తుందని మరికొద్ది రోజుల్లోనే యువతకు జాబ్స్ దక్కుతాయని పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరిలో ఐటి పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు అవసరమైన అన్ని అనుమతులను వెంటనే ఇప్పించేలా చూస్తామన్నారు. ఐటి మంత్రి లోకేష్ తిరుపతిని ఐటి హబ్‌గా నిలిపేందుకు చర్యలు తీసుకుంటురన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచిపెట్టి వెళ్లాయని చంద్రబాబు పాలనలో పరిశ్రమలు ఒక్కొక్కటిగా వస్తున్నాయని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఐఫోన్ ఫైవ్ అయితే చంద్రబాబు ప్రభుత్వం ఐఫోన్ 16 వర్షన్ అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చెప్పారు. బాబు వస్తే జాబ్ గ్యారంటీ మరోసారి నిరూపితం కానుందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లోనే ఐటి పరిశ్రమలు ఉన్నాయని కొత్తవి తన నియోజకవర్గంలో ఉంటే బాగుంటుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. తిరుపతి, చంద్రగిరి ఎమ్మెల్యేలను కలుపుకుని ఐటి హబ్‌ను ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి సునామి ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఎస్వీ యూనివర్శిటి ఆర్ అండ్ డి డైరెక్టర్ విజయ్ భాస్కర్ రావు, టికాప్ అధ్యక్షులు వంశీ రాయల, రవి ధర్మవరపు పాల్గొన్నారు.

నిమ్మ, చీని కేంద్రంలో కొత్త వంగడాలేవి : కురుగొండ్ల

ప్రజాశక్తి - వెంకటగిరి : పెట్లూరు వద్ద ఉన్న నిమ్మ, చీనీ పరిశోధనా కేంద్రాన్ని వెంకటగిరి ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. మౌలిక సదుపాయాలను శాస్త్రవేత్త మధుమతి వివరించారు. రాష్ట్రంలోని 18 నిమ్మ పరిశోధనా కేంద్రాలలో వెంకటగిరికి ప్రాధాన్యత వుందని, గత ప్రభుత్వంలో ఈ నిధులు మంజూరు చేయకపోవడంతో నిరుపయోగంగా మారిందన్నారు.

క్రైం న్యూస్

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మంగళం గ్రామ పంచాయతీలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. మంగళం పంచాయతీకి చెందిన హేమలత (30) వివాహం తర్వాత భర్త సుబ్బు, పిల్లలు పుట్టగానే వారిని వదిలి వెళ్లిపోయిందని తెలిపారు. ఇటీవల బొమ్మల క్వార్టర్స్‌లో పనులు చేసుకునే సి విజయ్‌తో గత కొంత కాలంగా హేమలత సహజీవనం చేస్తోందని, ఏమి చోటుచేసుకుందో ఉదయం విజయ్ ఇంటి వెలుపల ఉండగానే ఇంటి కున్న కిటికీ, తలుపులకు గడియ పెట్టి ఫ్యానుకు హేమలత చీరతో ఉరి వేసుకుని చని పోయిందన్నారు. హేమలతకు కుమా రుడు సాగర్, కుమార్తె యశస్విని ఉన్నారు. హేమలత సోదరుడు అశోక్ ఇచ్చిన ఫిర్యాదుతో తిరుచానూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హేమలత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): తిరుపతి- పాకాల మార్గంలో చంద్రగిరి మండలం కల్ రోడ్డుపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శుక్రవారం ఉదయం లభించింది. రైల్వే పోలీసుల కథనం మేరకు..చంద్రగిరి మండలం కల్ రోడ్డు పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడటంతో శరీరం రెండు భాగాలై మృతి చెందాడు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. వయసు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని తెలిపారు. బ్లాక్ ప్యాంటు, వైట్ ఫుల్ షర్టు ధరించి వున్నాడని, ట్రైలర్ చరణ్ తేజ జీవకోన తిరుపతి అని ఉందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదుపు తప్పి కారు బోల్తా..ఒకరి మృతి

ప్రజాశక్తి రామచంద్రాపురం (చంద్రగిరి): కారు అదుపు తప్పి ఒకరు మృతి చెందిన సంఘటన చంద్రగిరి మండలంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మదనపల్లికి చెందిన ఓ కుటుంబ సభ్యులు బెంగళూరు నుండి పెళ్లి చూపుల కోసం భీమవరానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బెంగళూరుకు వెళుతున్న సమయంలో ఎం.కొంగరవారి పల్లి వద్ద ఆవు అడ్డంగా రావడంతో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో జాగటి బాలు (26) తీవ్ర గాయాల పాలై మృతి చెందినట్లు చంద్రగిరి పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి శంకరమ్మకు గాయాలయ్యాయి. వీరితో పాటు కారులో దిలీప్, వాసు, ప్రియ ప్రయాణిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రగిరి సీఐ రామయ్య తెలిపారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనాల ఢీ

ఇద్దరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- రామచంద్రాపురం: ౦ండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. రాయల చెరువు కట్ట కింద శనీశ్వరుని ఆలయంలో పూజ చేసుకునేందుకు కావాల్సిన పూజ సామగ్రిని తీసుకునేందుకు చెంగారెడ్డి పచ్చి కాపలంకు వెళ్లి తీసుకొని తిరిగి నెమ్మల్లగుంటపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. వేణుగోపాలపురం సమీపంలో ఎన్ఆర్ కమ్మపల్లి గ్రామానికి చెందిన దేవరాజులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. దీంతో చెంగారెడ్డి (37) కుడి కాలుకు తీవ్ర గాయం అయింది. దేవరాజుకు చెందిన ద్విచక్ర వాహనంలో వెనుక భాగంలో కూర్చున్న భరత్ (36) కింద పడటంతో మెదడు భాగానికి గాయం తగిలింది. ఎన్ఆర్ కమ్మపల్లిలో మృతి చెందాడు. గాలాల పాలైన చెంగారెడ్డి చికిత్స నిమిత్తం స్థానికులు 108 సాయంతో తిరుపతి రుయాకు తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. చెంగారెడ్డి భార్య జీవిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దేవరాజులకు గాయాలు కావడంతో తిరుపతి రుయా హాస్పిటల్‌లో చేరినట్లు పోలీసులు తెలిపారు.

ఆదిశంకర అటానమస్ హోదా పదేళ్లకు పెంపు



మాట్లాడుతున్న ఆదిశంకరా ఇంజనీరింగ్ కశాశాల చైర్మన్ పెంచలయ్య

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ఆదిశంకర ఇంజనీ రింగ్ కళాశాలకు అటానమస్ హోదా మరో 10 సంవత్స రాలు పొడిగించారని త్వరలో కళాశాలను యూనివర్సిటీ స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని కళాశాల చైర్మన్ వంకీ పెంచల య్య తెలిపారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల చైర్మన్ వంకీ పెంచలయ్య మాట్లాడుతూ ఆదిశంకరా ఇంజనీరింగ్ కళాశాలకు 10 సంవత్సరాల క్రితం ఆటానమస్ హోదా వచ్చిందని, దీన్ని మరో పది సంవత్సరాలు పొడిగిస్తూ ఉన్నత విద్యా మండలి సర్టిఫికెట్ ఇచ్చిందని తెలిపారు. ఆదిశంకర కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఈ సమావేశంలో ఏవో రామయ్య పాల్గొన్నారు.

డయేరియాపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీలోని యానాది కాలనీలో పంచాయతీ కార్యదర్శి ఇందిరా అధ్యక్షతన డయేరియా నిర్మూలనపై శుక్రవారం అవగాహన కల్పించారు. క్లోరినేషన్ చేసిన నీటిని తాగాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పోలీస్ కాంచన, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. కాటూరు గ్రామంలో ఎంపిడివో త్రివిక్రమ రావు, ఆరోగ్య అధికారి వెంకటేశులు సందర్శించి పరిశుభ్రతపై కార్యదర్శికి తగు సూచనలు ఇచ్చారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పిల్లలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

మౌలిక వసతులు కల్పించండి: సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులో మౌలిక వసతులు కల్పించాలని చెన్నూ రు సిపిఎం నాయకులు గూడూరు పురపాలక కమిషనర్‌కి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ చెన్నూరులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుందన్నారు. వీధి దీపాలు పలు ప్రాంతాల్లో వెలగక అంధకారంలో ఉన్నాయన్నారు. శెట్టి గారి బీడు ప్రాంతంలో రోడ్లు, కాలువలను నిర్మించాలని కోరారు. శ్మశాన వాటికలో పెరిగిన చెట్లను తొలగిం చి, మట్టితో లెవలింగ్ చేయాలన్నారు. కుక్కలు ప్రజలపై దాడి చేస్తున్నాయని వాటిని నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సిపిఎం నాయకులు గుర్రం రమణయ్య, ఆర్‌శ్రీనివాసులు, వెంకటప్ప పా ల్గొన్నారు.

సర్వే రిజిష్టర్ల తనిఖీ

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : మండలంలోని యాతులూరు, పెట్లూరు సచివాలయాల్లో గూడూరు డివిజనల్ సర్వేయర్ బి అరోహర శుక్రవారం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి భూ సమస్యలు ఉన్నా సచివాలయ సర్వేయర్ల ద్వారా పరిష్కరించుకోవాలని అలా కాకుంటే మండల సర్వేయర్, డివిజనల్ సర్వేయర్లు ఆ సమస్యను పరిశీలించి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలుగా ఉన్న సచివాలయ సర్వేయర్ల పని విధానాన్ని, ఎఫ్లైన్ రిజిస్టర్, పట్టా సబ్ డివిజన్, ఆన్లైన్ సబ్ డివిజన్, అధికారుల పర్యవేక్షణ, మూమెంట్ రిజిస్టర్‌లను అమలు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కే సుప్రజా, సచివాలయ సర్వేయర్లు, ఈ అజయ్, టి రవికుమార్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంచులతో ప్రమాదం

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్లాస్టిక్ సంచులను మితిమీరి వాడితే ప్రమాదకరమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వీరయ్య తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వీరయ్య మాట్లాడుతూ పలుచగా ఉండే ప్లాస్టిక్ మామూలు ప్లాస్టిక్ కంటే ప్రమాదకరమని ప్రతి ఏడాది పశువులు, పక్షులు, సముద్ర జీవులు ప్లాస్టిక్ సంచులు వల్ల ప్రాణాలు కోల్పోతున్నాయన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల నుంచి పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు డాక్టరు శ్రీనివాసులు, డాక్టరు వి వాసవి, జి గంగయ్య, తిరుమలయ్య, సురేష్ బాబు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.